# ప్రథమ అధ్యక్షత్వ మరియు దర్శించి బోధించు సందేశములు, ఫిబ్రవరి 2013
# ప్రథమ అధ్యక్షత్వ సందేశము, ఫిబ్రవరి 2013

## సందేహించే మిషనరీ కోసం ఒక మాట

**అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చేత**
**ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు**

యేసు క్రీస్తు యొక్క శిష్యులు ఎల్లప్పడు ప్రపంచమునకు ఆయన సువార్తను తీసుకొనివెళ్ళు బాధ్యత కలిగియున్నారు (మార్కు16:15--16 చూడుము). అయినప్పటికిని, కొన్నిసార్లు మన చుట్టూ ఉన్నవారితో మన విశ్వాసము గురించి మన నోటిని తెరచి మాట్లాడుట కష్టమైనది. కొందరు సంఘ సభ్యులు మతము గురించి ఇతరులతో మాట్లాడే సహజమైన వరమును కలిగియుండగా,మిగిలిన వారు కాస్త సందేహిస్తారు లేక తడబడతారు, ఇబ్బందిపడతారు, లేక ఆవిధంగా చేయటానికి కూడ భయపడతారు.
ఈ కారణము వలన , "సమస్త సృష్టికి" (సి మరియు ని 58:64) సువార్తను ప్రకటించుటకు రక్షకుని ఆజ్ఞను అనుసరించుటకు ఎవరైనా అనుసరించగల నాలుగు విషయాలను నేను సూచించనా.

### వెలుగుగా ఉండుము

నా ప్రియమైన సూక్తి ఒకటి "అన్ని సమయములందు సువార్తను ప్రకటించుము మరియు అవసరమైన యెడల, మాటలనుపయోగించుము." ఈ సూక్తిలో దాగి ఉన్నది తరచుగా చాలా శక్తివంతమైన ప్రసంగములు మాట్లాడబడవనే అవగాహన ఉన్నది.
మనము చిత్తశుద్ధి కలిగి మన ప్రమాణముల ద్వారా ఏకరీతిగా జీవించినప్పడు, జనులు గమనిస్తారు. మనము ఆనందము మరియు సంతోషమును ప్రసరించినప్పడు, వారింకా ఎక్కువ గమనిస్తారు.
ప్రతిఒక్కరు సంతోషంగా ఉండాలని కోరతారు. సంఘ సభ్యులమైన మనము సువార్త వెలుగును ప్రసరించినప్పడు, జనులు మన సంతోషమును చూస్తారు మరియు మన జీవితాలలో దేవుని ప్రేమ నింపబడుట మరియు పొంగిపొరలుటను గ్రహిస్తారు. ఎందుకో వారు తెలుసుకోవాలని కోరతారు. మన రహస్యమును గ్రహించాలని వారు కోరతారు.
"మీరు ఎందుకంత సంతోషంగా ఉన్నారు?" లేక "మీరెల్లప్పడు మంచి స్వభావమును ఎందుకు కలిగియున్నారు? " బహుశా, ఈ ప్రశ్నలకు జవాబులు, యేసు క్రీస్తు యొక్క పునఃస్థాపించబడిన సువార్త గురించి సంభాషణకు ఖచ్చితంగా నడిపిస్తాయి.

### సంభాషణాయుతంగా ఉండండి

ప్రత్యేకంగా మన స్నేహితులు మరియు ప్రియమైన వారికి---మతము విషయమును చర్చించుట---కష్టమైనది మరియు సాహసోపేతమైనదిగా కనబడవచ్చు. అది అలా ఉండనవసరము లేదు. ఆత్మీయ అనుభవాలను తెలియచేయుట లేక సంఘ ప్రోత్సాహకార్యక్రమాలను గూర్చి లేక సాధారణ సంభాషణలో ఘటనలను గూర్చి మాట్లాడుట సులభమైనవిగా ఉండగలవు మరియు మనము కాస్త ధైర్యము చేసి కనీస జ్ఞానము ఉపయోగిస్తే ఆహ్లాదకరంగా ఉండవచ్చును.
నా భార్య, హారియట్, దీనికి అద్భుతమైన మాదిరి. మేము జర్మనీలో ఉన్నప్పడు, స్నేహితులు మరియు పరిచయస్తులతో తన సంభాషణలందు సంఘానికి-సంబంధించిన విషయాలను చర్చించటానికి ఒక మార్గాన్ని ఆమె కనుగొనేది. ఉదాహరణకు, ఎవరైనా ఆమెను వారాంతము గురించి అడిగిన యెడల, "ఈ ఆదివారము మా సంఘములో ముద్రవేసే అనుభవము మాకు కలిగింది! 16 సంవత్సరాల యువకుడు 200 మందిగల మా సమూహము యెదుట పవిత్రమైన జీవితమును జీవించుట గురించి అందమైన ప్రసంగము చేసాడు." లేక, "90 సంవత్సరాల స్త్రీ 500 దుప్పట్లను అల్లింది మరియు ప్రపంచమంతటా అవసరతగల జనులకు పంపుటకు సంఘ మానవ సంక్షేమ కార్యక్రమానికి వాటిని ఇచ్చివేయుటను నేను తెలుసుకొన్నాను."
దానికంటె ఎక్కువ తరచుగా, దీనిని వినిన జనులు ఇంకా ఎక్కువగా తెలుసుకోవాలనుకుంటారు. వారు ప్రశ్నలడుగుతారు. మరియు అది సువార్త గురించి సహజంగా, విశ్వాసంగా, బలవంతము చేయని విధానములో సువార్త గురించి

మాట్లాడుటకు అవకాశములకు నడిపించును.
ఇంటర్నెట్ మరియు సామాజిక మీడియా యొక్క ఆగమనముతో, ఇదివరకటి కంటె సంభాషణా విధానములో ఈ విషయాల గురించి మాట్లాడుట నేడు సులభమయ్యింది. మనకవసరమైనది కేవలము ఆవిధంగా చేయటానికి ధైర్యము.

## కృపతో నిండియుండుము

దురదృష్టవశాత్తు, అసమ్మతించుట చాలా సులభమైనది. మనము వాదించుట, హీనపరచుట, మరియు దూషించుట చాలా తరుచుగా జరుగును. మనము జనులతో కోపముగా ఉండి, దురుసుగా, లేక నొప్పించినప్పుడు, వారు తెలుసుకోవాలని కోరే చివరి విషయము మన గురించి తెలుసుకోవాలనుకొనుట. ఎవరో ఏదో చెబితే వారిని నొప్పించి లేక కోపము తెప్పించుట వలన ఎంతమంది జనులు సంఘాన్ని విడిచిపెట్టారు లేక ఎన్నడును చేరలేదని తెలుసుకొనుట అసాధ్యము.
ఈరోజు ప్రపంచములో చాలా అనాగరికత ఉన్నది. ఇంటర్నెట్ యొక్క రహస్యత వలన, ఆన్‌లైన్ విషపూరితమైన లేక అసహ్యకరమైన విషయాలను చెప్పట సులభమైనది. మన మృదువైన క్రీస్తు యొక్క నిరీక్షణగల శిష్యులుగా మనము, ఉన్నతమైన , ఎక్కువ దాతృత్వముగల ప్రమాణము కలిగియుండవద్దా? లేఖనాలు బోధిస్తున్నాయి, "ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యవలెనో అది మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పు వేసినట్లు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి" (కొలొస్సయులకు 4:6).
మన మాటలు పగటి ఆకాశమువలె స్పష్టముగా మరియు కృప నిండి ఉండాలనే ఆలోచన నాకిష్టమైనది. ఈ సరళమైన సూత్రమును మనము అవలంబించిన యెడల మన కుటుంబాలు, వార్డులు, రాజ్యములు, మరియు ప్రపంచము కూడ ఎలా ఉంటాయో మీరూహించగలరా?

## విశ్వాసముతో నిండియుండుడి

కొన్నిసార్లు ఇతరులు సువార్తను అంగీకరించు విషయము వచ్చినప్పడు మనపై మనము ఎక్కువ ఘనతను లేక ఎక్కువ నిందను తీసుకుంటాము. మార్చుట మనము చేయాలని ప్రభువు కోరటలేదని గుర్తుంచుకొనుట ముఖ్యమైనది. సంభాషణ మన మాటల ద్వారా కాదు కాని పరిశుద్ధాత్మ యొక్క పరలోక ప్రత్యక్షతల ద్వారా వస్తుంది. కొన్నిసార్లు దానికంతటికి మన సాక్ష్యము యొక్క లేక హృదయాన్ని మృదువుగా చేయు లేక ద్వారము తెరిచే ఒక అనుభవము గురించి ఒక ఒంటరి వాక్యము అవసరము అది ఆత్మ యొక్క ప్రేరేపణల ద్వారా ఆ శ్రేష్ఠమైన సత్యములు అనుభవించుటకు ఇతరులను నడిపించగలదు.
అధ్యక్షులు బ్రిగమ్ యంగ్ (1801--77) "ఒక వ్యక్తి వాక్చాతుర్యము, లేక బహిరంగ ప్రసంగము చేయు ప్రతిభ లేకుండా, 'పరిశుద్ధాత్మ యొక్క శక్తి ద్వారా, మోర్మన్ యొక్క గ్రంథము సత్యమని, జోసఫ్ స్మిత్ ప్రభువు యొక్క ప్రవక్త అని,' మాత్రమే చెప్పట చూచినప్పడు సువార్త సత్యమని తాను ఎరుగుదునని ఆయన అన్నారు. ఆ వినయముగల సాక్ష్యమును ఆయన విన్నప్పడు, "ఆ వ్యక్తి నుండి వచ్చు పరిశుద్ధాత్మ నా అవగాహనను విశదపరచింది, మరియు వెలుగు, మహిమ మరియు అమర్త్యత్వమును నా యెదుట ఉన్నాయి,"2 అని అధ్యక్షులు యంగ్ అన్నారు.
సహోదర, సహోదరిలారా, విశ్వాసము కలిగియుండుము. మీరు మాట్లాడే మాటలను ప్రభువు హెచ్చిస్తారు మరియు వాటిని శక్తివంతమైనవిగా చేస్తారు. మార్చవలెనని దేవుడు మిమ్మల్ని అడగరు కాని బదులుగా మీ నోటిని తెరవమంటారు. మార్చే పని మీది కాదు---అది వ్యక్తి వినుట మరియు పరిశుద్ధాత్మకు చెందినది.

## ప్రతి సభ్యుడు ఒక మిషనరీ

నా ప్రియమైన స్నేహితులారా, ఈరోజు మన నోటిని తెరచి, యేసు క్రీస్తు సువార్త యొక్క సంతోషకరమైన వార్తలను ఇతరులతో పంచుకొనుటకు మునుపటికంటె ఎక్కువ మార్గములున్నాయి. ఈ గొప్ప కార్యములో పాల్గొనుటకు--- ప్రతిఒక్కరికి ---సందేహించు మిషనరీకి కూడ ఒక మార్గమున్నది. వెలుగు మరియు సత్యముతో లోకమును నింపు ఈ గొప్ప కార్యమును బలపరచుటలో మన స్వంత ప్రత్యేక ప్రతిభలు మరియు ఆసక్తులను ఉపయోగించుటకు ఒక మార్గమును మనలో ప్రతిఒక్కరు కనుగొనగలరు. మనము ఆవిధంగా చేసినప్పడు, "అన్ని సమయములలో దేవునికి

సాక్షులుగా నిలబడుటకు" (మోషైయ 18:9) ఉండుటకు తగినంత విశ్వాసము మరియు ధైర్యము కలిగిన వారికి వచ్చు సంతోషమును మనము కనుగొనవచ్చును.

వివరణలు

1.St. Francis of Assisi, in William Fay and Linda Evans Shepherd, *Share Jesus without Fear* (1999), 22.
2. *Teachings of Presidents of the Church: Brigham Young* (1997), 67.

## ఈ సందేశము నుండి బోధించుట

బోధించుటకు ఒక శక్తివంతమైన విధానమేదనగా "మీరు బోధించిన సూత్రమును జీవించుటకు వారికి సహాయపడునట్లు మీరు బోధించువారు . . . లక్ష్యములను ఏర్పరచుటకు ప్రోత్సహించుట" (బోధన, గొప్ప పిలుపు కాదు (1999), 159). ఈ నెల ఒకరు లేక ఎక్కువమంది జనులతోసువార్తను పంచుకొనుటకు ఒక లక్ష్యమును ప్రార్థనాపూర్వకంగా ఉంచమని మీరు బోధించువారిని ఆహ్వానించుటకు ఆలోచించుము. తల్లిదండ్రులు చిన్నపిల్లలు సహాయపడగల విధానములను చర్చించవచ్చును. కుటుంబ సభ్యులు క్రమమైన సంభాషణలో సువార్తను చర్చించుటకు మెదడుకు మేత లేక నటించే విధానములను మరియు ఒక స్నేహితుడిని వారు ఆహ్వానించగల సంఘ ప్రోత్సాహకార్యక్రమాలను గూర్చి ఆలోచించుటకు కూడ మీరు సహాయపడగలరు.

## అడ్రియానా వాస్క్విజ్ చేత

ఒకరోజు నా సెమినరీ తరగతి కొరకు చదువుచుండగా, నాకు ఒక మనోహరమైన, ప్రత్యేకమైన భావన కలిగింది. మరుసటి రోజు కొరకు పాఠమును నేను చదువుచున్నప్పుడు, పాఠశాల నుండి ఒక స్నేహితురాలి ముఖమును నేను చూసాను మరియు ఆమెతో నా సాక్ష్యమును పంచుకోవాలనే బలమైన భావన నాకు కలిగింది.

ఈ భావన యొక్క స్పష్టతను లక్ష్యపెట్టకుండా, నేను భయపడ్డాను, నా స్నేహితురాలు నన్ను తిరస్కరిస్తుందని నేను చింతించాను, ఎందుకనగా ప్రత్యేకంగా ఆమె సంఘములో చేరుటకు ఆసక్తిగలఅమ్మాయివలె నాకు కనబడలేదు. యువతుల ప్రధాన అధ్యక్షత్వములో సహోదరి మేరీ ఎన్. కుక్ చేత ప్రసంగమును నేను ఆలోచించాను, దానిలో ఆమె కష్టపడి పనిచేయమని మరియు సాహసవంతముగా ఉండమని సవాలు చేసారు. ఈవిధంగా నేను ఉండాలని కోరాను, కనుక నేను ఈ అమ్మాయికి ఒక లేఖ వ్రాసాను మరియు సంఘము యొక్క యథార్థతను గూర్చి మరియు మోర్మన్ యొక్క గ్రంథము కొరకు నా ప్రేమను గూర్చి సాక్ష్యమిచ్చాను. మరుసటి రోజు నేను నా లేఖతోపాటు మోర్మన్ యొక్క గ్రంథ ప్రతిని ఆమె బ్యాగులో ఉంచాను.

నా ఆశ్చర్యమునకు, నా స్నేహితురాలు సువార్తకు చాలా అనుకూలంగా ఉన్నది. ఆరోజు మొదలుకొని, ఆమె మోర్మన్ యొక్క గ్రంథ పఠనములో తాను నేర్చుకొన్నదాని గురించి ఆమె నాతో చెప్పేది. కొన్నివారముల తరువాత, నేను ఆమెను మిషనరీలకు పరిచయము చేసాను. దాదాపు వెంటనే, ఆమె నేర్చుకొన్నది సత్యమని పరిశుద్ధాత్మ నుండి నిర్ధారణను పొందింది. ఆమె భావనలు మాతో చెప్పినప్పడు మిషనరీలు మరియు నేను ఏడ్చాము. నా స్నేహితురాలు త్వరలో బాప్తీస్మము పొందింది, మరియు ఆమె తల్లిదండ్రులు ఆమెలో సంభవించిన మార్పులను చూడటానికి ఆశ్చర్యపడ్డారు. నా భయములను నేను జయించి మరియు ఆమె జీవితములోనికి సువార్తను తెచ్చుటకు సహాయపడగలిగినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను.

**వివరణ**

1.See Mary N. Cook, "Never, Never, Never Give Up!" *Liahona,* May 2010, 117–19.

## పిల్లలు

ఇతరులకు నేను వెలుగుగా ఉండగలను

ఇతరులకు వెలుగుగా ఉండమని, మన మాటలు "ఎండగల ఆకాశమువలె స్పష్టముగా మరియు కృపతో నిండియుండాలని" అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ అన్నారు. మన మాటలు సంతోషంగా, నిజాయితీగా, మరియు దయ కలిగియుండాలి. ఇతరులకు వెలుగుగా ఉండుటకు మీరేమి చేయగలరు లేక చెప్పగలరు? కుటుంబ సభ్యులకు లేక స్నేహితులకు చెప్పటకు మీరు ప్రణాళిక చేయు ఐదు మంచి విషయాలను మీ దినచర్య పుస్తకంలో మీరు వ్రాయగలరు.

© 2012 by Intellectual Reserve, Inc.
అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. First Presidency Message, February 2013 యొక్క అనువాదము, Telugu. 10662 421

# దర్శించి బోధించు సందేశము, ఫిబ్రవరి 2013

## ప్రభువుకు మార్పు చెందుట

ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము. అధిక సమాచారము కొరకు **reliefsociety.lds.org** వెళ్ళుము.

చైతన్యమునకు తిరిగి వచ్చిన సహోదరీలు మరియు క్రొత్తగా మార్పు చెందినవారు ఉపశమన సమాజములో ప్రవేశించే యువతులను కలిపి---సంఘము యొక్క క్రొత్త సహోదరీలకు---దర్శించు బోధకుల సహాయము మరియు స్నేహము అవసరము. "పరివర్తన చెందినవానిని నిలుపుకొనుటకు మరియు తక్కువ చైతన్యముగల సభ్యులు పూర్తి చైతన్యమునకు తిరిగి తెచ్చుటకు సభ్య ప్రమేయం ముఖ్యమైనదని," పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ ఎమ్. రస్సెల్ బల్లార్డ్ అన్నారు. "ఉపశమన సమాజము. . . . సంఘములో మనకు గల అత్యంత శక్తివంతమైన సహవాసము చేయు వనరులలో (ఒకటి) కాగలదను దర్శనమును సంగ్రహించుము. బోధింపబడిన వారిని మరియు తిరిగి చైతన్యము పొందినవారిని త్వరగా సమీపించుము, మరియు మీనిర్మాణము ద్వారా సంఘమునకు వారిని ప్రేమించుము."1

ఉపశమన సమాజ సభ్యులుగా, మనము సంఘ ప్రధాన ఆభ్యాసములు నేర్చుకొనుటకు సహాయపడగలము, అవి: ఒక ప్రసంగము ఇచ్చుట. వారి మృతులైన పూర్వీకుల కొరకు బాప్తీస్మములు మరియు నిర్ధారణలు చేయుట.

"క్రొత్త సభ్యులు సౌకర్యంగా భావించి సంఘములో స్వాగతించబడినట్లు భావించునట్లు చేయుటకు ఆసక్తిగల స్నేహితులు అవసరము," అని ఎల్డర్ బల్లార్డ్ అన్నారు.2 మనమందరము, ప్రత్యేకంగా దర్శించు బోధకులు, క్రొత్త సభ్యులు స్థిరముగా "ప్రభువుకు పరివర్తన చెందుటకు" (ఆల్మా 23:6) సహాయపడు విధానముగా వారితో స్నేహమును స్థాపించు ముఖ్యమైన బాధ్యతలను కలిగియున్నారు.

లేఖనముల నుండి

2 నీఫై 31:19--20; మొరోనై 6:4;

మన చరిత్ర నుండి

"ఎప్పటికీ వృద్ధి చెందుచున్న పరివర్తన చెందినవారితో," "వారి మార్గమును వారు కనుగొనినప్పడు వారికి సహాయపడుటకు ఎక్కువ గట్టి ప్రయత్నమును మనము చేయాలి. వారిలో ప్రతిఒక్కరికి మూడు విషయాలు అవసరము: ఒక స్నేహితుడు, ఒక బాధ్యత, మరియు "దేవుని యొక్క మంచి వాక్యముతో" (మొరోనై 6:4) పోషించుట అని అధ్యక్షులు గార్డన్ బి. హింక్లీ (1910--2008) అన్నారు.3

వారు కావలికాయువారికి సహాయపడు స్థానములో దర్శించు బోధకులున్నారు. ఒక వృద్ధురాలైన సహోదరి యొక్క దర్శించు బోధకురాలిగా ఉన్న ఒక యౌవన ఉపశమన సమాజ సహోదరికి చేసినట్లుగా, తరచుగా స్నేహము మొదట వస్తుంది. శుభ్రపరచు ప్రాజెక్టుపై ప్రక్కప్రక్కన వారు పని చేయువరకు ఒక స్నేహమును నిర్మించుటలో వారు నిదానించారు . వారు స్నేహితులయ్యారు, మరియు వారు దర్శించు బోధన గురించి మాట్లాడుకొన్నప్పడు, వారిరువురు "దేవుని యొక్క మంచి వాక్యముచేత" పోషించబడ్డారు.

ఉపశమన సమాజము "భూమిమీద దేవుని రాజ్యము యొక్క ముఖ్యమైన భాగమని మరియు . . . . దాని విశ్వాసులైన సభ్యులు మన తండ్రి యొక్క రాజ్యములో నిత్య జీవమును పొందుటకు సహాయపడునని,"4 అధ్యక్షులు జోసఫ్ ఫీల్డింగ్ స్మిత్ (1876--1972) అన్నారు.

వివరణలు

1.M. Russell Ballard, "Members Are the Key," *Liahona*, Sept. 2000, 18.
2. M. Russell Ballard, *Liahona*, Sept. 2000, 17.
3. Gordon B. Hinckley, "Every Convert Is Precious," *Liahona*, Feb. 1999, 9.
4. Joseph Fielding Smith, in *Daughters in My Kingdom: The History and Work of Relief Society* (2011), 97.

నేనేమి చేయగలను?

1. మన సహోదరీలకు మనము పరిచర్య చేసినప్పడు నా సహవాసి కొరకు మరియు ఆత్మ మమ్మల్ని నడిపించునట్లు నేను ప్రార్థించుచున్నానా?

2.ఆమె గురించి మనము నిజముగా శ్రద్ధ తీసుకొనుచున్నామని ఆమె ఎరుగునట్లు మనము కావలికాయు ప్రతీ సహోదరికి మనము ఏవిధాలు గా సేవ చేయుచున్నాము?

అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. Visiting Teaching Message, February 2013 యొక్క అనువాదము. Telugu. 10662 421